# వాడవాడనా బీఆర్ఎస్ ప్రచార జోరు..

- సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిపై ఇంటింటా ప్రచారం చేసిన బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్, నవంబర్ 18: చెన్నూర్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. చెన్నూర్ పట్టణంలోని 2వ వార్డుల్లోని జెండావాడ, బోయవాడ, ఖాజీపుర, బొక్కలకుంట, బెస్తవాడల్లో శనివారం ఇంటింట ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజోద్దిన్, కౌన్సిలర్లు కమ్మల శ్రీనివాస్, జోడు శంకర్, జగన్నాథుల శ్రీను, తుమ్మ రమేశ్, దోమకొండ అనిల్, రేవెల్లి మహేశ్, వేల్పుల సుదాకర్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖాజా ఖంరొద్దీన్, మానికరౌతు శంకర్, రుద్రబట్ల సంతోష్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, పెండ్యాల లక్ష్మణ్, మేడ సురేశ్‌రెడ్డి, వేముల మహేందర్, నెన్నల భీమయ్య, ఖలీల్, ఇసాక్, కొప్పుల రవి, కొప్పుల ప్రభాకర్, నయాబ్, అరీఫ్, తగరం అశోక్, తలారి మురళి, రామడుగు విష్ణు, కోమటిపల్లి రమేశ్, మనిశెట్టి శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.


చెన్నూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


చెన్నూర్ రూరల్ : సంకారంలో ప్రచారంలో పాల్గొన్న సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు

### మందమర్రిలో విస్తృతంగా బీఆర్ఎస్ ప్రచారం

మందమర్రి, నవంబర్ 18: మందమర్రి మున్సిపాలిటీలో అంగడిబజార్, విద్యానగర్, రామన్ కాలనీలలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ర్యాలీలు నిర్వహించారు. మార్కెట్, పాత బస్టాండ్ ఏరియాల్లోని వాణిజ్య దుకాణాలలో వ్యాపారులకు బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్, యువత నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ హయాంలో ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిపై ముద్రించిన చెన్నూర్ ప్రగతి ప్రస్థానం పుస్తకాలను పంపిణీ చేశారు. మున్సిపాలిటీ 11వ వార్డులో మహిళలు బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో పోస్టర్లను ప్రదర్శిస్తూ ప్రచారం చేశారు. 1 ,2, 22, 24వ వార్డులు ఎర్రగుంటపల్లి, ఊరు మందమర్రి గ్రామాలతో పాటు యాపల్, కేకే 2 ఏరియాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, యువకులు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

### క్యాతనపల్లిలో బీఆర్ఎస్ ప్రచారానికి భారీ స్పందన

రామకృష్ణాపూర్, నవంబర్ 17: క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారానికి భారీగా స్పందన లభిస్తున్నది. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ గెలుపే లక్ష్యంగా 22 వార్డుల్లో పండుగ వాతావరణంలో ప్రచారం కొనసాగుతున్నది. ప్రచారంలో భాగంగా 13వ వార్డు కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, 17వ వార్డు కౌన్సిలర్ ఎల్లబెల్లి గంటాలమ్మ మూర్తి, 18వ వార్డు కౌన్సిలర్ రామిడి ఉమాదేవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్. పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, సీనియర్ నాయకులు డా. రాజా రమేశ్‌బాబు, కో-ఆప్షన్ జక్కనబోయిన మంజుల కుమార్, ఆసాల రాజన్న, అనంతుల రవి, ఉప్పారపు పోషం, చిలుముల కొమురయ్య, శనిగారపు వెంకటి, బొంకూరి ప్రభాకర్, రామడి లక్ష్మీకాంత్, పార్వతి సాయకుమార్, లకుమల్ల నవీన్, అప్పాల బాను, పెనుమచ్చ సరిత, బత్తుల శ్రీనివాస్, కొండ అంతడుపుల నాగరాజు, పసిగంటి శ్రీనివాస్,శ్రీహరి, శారద, దాసరి భాగ్య,పసిగంటి లక్ష్మి, అనసూయ పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధి కేసీఆర్ కే సాధ్యం


మందమర్రి రురల్, నవంబర్ 18: బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ఫలాలు, ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తున్నదని జడ్పీటీసీ వేల్పుల రవి అన్నారు. శనివారం మందమర్రి మండలం పొన్నారంలో చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను, పదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మరోసారి బాల్క సుమన్‌ను గెలిపిస్తే చెన్నూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంకె లక్ష్మి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు సుర్మిల శ్రీనివాస్, వార్డు మెంబర్ పెంచాల రాజు, గడ్డం శ్రీను మండల యూత్ ప్రెసిడెంట్ పెంచల మధు, బర్లకృష్ణ స్వామి పాల్గొన్నారు.

### చెన్నూర్ మండలంలో..

చెన్నూర్ రూరల్, నవంబర్ 18:ప్రభుత్వవ విప్ బాల్క సుమన్ గెలుపు ఖాయం అని చెన్నూర్ మండల సర్పంచులు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ ఆదాశాల మేరకు మండలంలోని సర్పంచులు కిష్టంపేట, సంకారం గ్రామాలలో ప్రచారాన్ని కొనసాగించారు. కాంగెస్ నాయకులు దొంగ హామీలతో ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని, వారి మాటలు నమ్మితే మళ్లీ మనం 50 ఏండ్ల వెనుకకు పోతామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌కు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బుర్ర రాకేశ్ గౌడ్, పాగె రాజమల్లు, చెడెంక పున్నం, డెబ్బ రవీందర్, తోట మధూకర్, నాయకులు అయిత సురేశ్ రెడ్డి, అన్నల తిరుపతి, పోలు రవీందర్ గౌడ్, ముత్యాల సంపత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


మందమర్రిలో మ్యానిఫెస్టో పోస్టర్లతో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు


మందమర్రి : 7వ వార్డులో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం


రామకృష్ణాపూర్ : 13వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


మందమర్రిరూరల్ : పొన్నారంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## శాంతియుతంగా ప్రచారాన్ని నిర్వహించుకోవాలి

- ఎలాంటి గొడవలకు దిగవద్దు
- మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి

మందమర్రి, నవంబర్ 18: వివిధ పార్టీల నాయకులు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మందమర్రి సర్కిల్ పరిధిలోని మందమర్రి, రామకృష్ణాపూర్, కాసిపేట, దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రశాంతంగా ప్రచారం చేసుకోవాలన్నారు. ఎలాంటి గొడవలకు, అల్లర్లకు పాల్పడినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


మాట్లాడుతున్న సీఐ గట్ల మహేందర్ రెడ్డి

## పాత్రికేయుడి కుటుంబానికి పరామర్శ


రవి చిత్రపటం వద్ద నివాళులరిస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్

మందమర్రి రురల్, నవంబర్ 18: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, మృతిచెందిన మందమర్రి పట్టణానికి చెందిన పాత్రికేయుడు బొడ్డు రవి వాల్మీకి కుటుంబాన్ని ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. రవి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి


పోలంపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్డీవో శేషాద్రి

భీమారం, నవంబర్ 18 : రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని డీఆర్డీవో శేషాద్రి సూచించారు. భీమారంలోని డీఆర్డీవో ఆధ్వర్యంలో సుంకరిపల్లి, అంకుషాపూర్, పోలంపల్లి శివాలయం, నాగులమ్మ గుడి వద్ద కేంద్రాలను శనివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏ గ్రేడ్‌కి రూ. 2203, కామన్ గ్రేడ్‌కు రూ.2183 ధర నిర్ణయించినట్లు తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకరావాలని తేమ శాతం 17 లోపు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీపీఎం వేణు, ఏపీఎం త్రయంబకేశ్వర్, సీసీ దర్శనాల రమేశ్, గ్రామ సంఘాల అధ్యక్షురాలు శైలజ, రాజేశ్వరి, మంజూల తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మహిళా కళాశాలలో ఫ్రెషర్స్ డే



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మందమర్రి రూరల్, నవంబర్18: మందమర్రి మండల పరిధిలోని సింగరేణి మహిళ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల వారి ప్రెషర్స్ డే వేడుకలు శనివారం స్థానిక మంజునాథ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. సోషల్ మీడియాలోని మంచిని గ్రహించి, చెడును దూరం పెట్టాలని, మంచి ప్రవర్తనతో చదువుకుంటే,మంచి ఉద్యోగాలు సంపాదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ హీరాలాల్ ఉపాధ్యాయ, ఎస్.ఐ చంద్రకుమార్,ప్రిన్సిపాల్ సుష్మ, సీఎచ్. రాజేశం, ఉపాధ్యాయులున్నారు.

## 'ఓటర్ చంద్రయ్య' లఘు చిత్రం ప్రారంభం


లఘు చిత్రం షూటింగ్ చిత్ర బృందం

మందమర్రి రురల్, నవంబర్ 18 : ఓటు ప్రాముఖ్యత తెలిపేందుకు ఓటరు చంద్రయ్య లఘు చిత్రాన్ని తీస్తున్నామని చిత్ర దర్శకుడు సునార్కర్ రాంబాబు తెలిపారు. ఈ లఘు చిత్రాన్ని మందమర్రి ప్రాంతంలోని ఎర్రగుంటపల్లి, ఊరు మందమర్రి పరిసర ప్రాంతాల్లో చిత్రీకరిస్తున్నామని, స్థానిక కళాకారులను ఇందులో పరిచయం చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రధాన పాత్రగా ఉదారి చంద్రమోహన్ గౌడ్ నటించారు.